3న తిరుమలలో అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

10వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తిరుమల విద్యాసంస్థల ఆధ్వర్యంలో జెఇఇ మెయిన్, జెఇఇ అడ్వాన్స్డ్, నీట్‌పై ఈ నెల 3న అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నట్లు తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమల రావు తెలిపారు. కాతేరు, రాజమహేంద్రవరంలోని క్యాంపస్‌లో ఆ రోజు ఉదయం 10 గంటలకు సదస్సు జరుగుతుందన్నారు. ఐఐటి, ఎయిమ్స్ వంటి ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయి కళాశాలల్లో విద్యనభ్యసించాలంటే ఎలా సంసిద్ధమవ్వాలో ఈ సదస్సులో వివరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మరిన్ని వివరాలకు 7997071672, 7702449686 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఇనామ్ భూముల్లో అక్రమ లే అవుట్లు

ప్రజాశక్తి - కడియం

మండలంలోని పలు గ్రామాల్లో గత కొన్నేళ్లుగా అక్రమ లేఔట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తూ కనిపిస్తున్నాయి. అక్రమంగా లే అవుట్లు వేయడమే కాకుండా అధికారికంగా భూముల క్రయ, విక్రయాలు జరుగుతున్నా అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

మండలంలో తాజాగా కొందరు కూటమినేతలు ఇనామ్(ఫ్రీహోల్డ్) భూమిలో లే అవుట్ వేసి పనులు కూడా మొదలుపెట్టారు. సహజంగా భూమార్పిడి జరగాలంటే ముందుగా రెవెన్యూశాఖకు కన్వర్షన్ ఫీజు కట్టాల్సి ఉంది. కానీ ఈ లేఔట్ విషయంలో భూమి మార్పిడికి సంబంధించి ఎటువంటి కన్వర్షన్ ఫీజు చెల్లించకుండా చుట్టూ ప్రహరీ నిర్మిస్తూ అధికారులకు ఛాలెంజ్ విసురుతున్నారు లేఅవుట్ నిర్వాహకులు. ఇప్పటికే సదరు లేఔట్ పనులు నిలిపివేయాలని స్థానిక రెవెన్యూ అధికారులు చెప్పినప్పటికీ, నిర్వాహకులు మాత్రం వారి పనులను యథేచ్ఛగా చేసకుపోతూ అధికార ధర్పం ప్రదర్శిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.

మండలకేంద్రమైన కడియంకు కూత వేటు దూరంలో కడియం నుంచి వీరవరం వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకుని కడియపులంక గ్రామ పంచాయతీ పరిధి బుర్రిలంక రెవెన్యూ సర్వేనెంబర్ 197-5.. ఖాతా నెంబరు 14 37 ఎల్‌పి నెంబర్ 2919లో సుమారు 64 సెంట్లు ఇనామ్ భూమిలో నూతనంగా లేఔట్ వేసి పనులు కూడా మొదలుపెట్టారు కొందరు కూటమినేతలు. అసలు ఈ భూమి క్రయ, విక్రయాలు పరిధిలోనికి వస్తుందా? ఈ భూమిని భూమార్పిడి చేసి లేఔట్ లు వేసే వీలుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సామాన్య ప్రజల నుంచి వినియోగ తీరు ఉద్యానవనములు పెంపకంగా ఉన్న ఈ భూమి లే అవుట్‌గా మార్చేందుకు నిబంధనలు వర్తిస్తాయా? అంటూ మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఇలాగే కొనసాగితే మరికొన్ని ఇనామ్ భూములకు కూడా రెక్కలొచ్చి లే-అవుట్లుగా మారిపోతాయని కొందరు చెప్పుకొస్తున్నారు. మరి ఈ తతంగంపై సంబంధిత అధికారులు స్పందిస్తారో కూటమి నాయకుల ఒత్తిడికి, కాసులకు కక్కుర్తి పడి నిబంధనలు తుంగలో తొక్కి అక్రమార్కుల కొమ్ము కాస్తారో, అడ్డుకుంటారో వేచి చూడాలి.

ఇనామ్ భూముల్లో జరుగుతున్న లేఅవుట్ పనులు

స్టిక్కర్‌ను ఆవిష్కరిస్తున్న అరుణ్ తదితరులు

స్మార్ట్ మీటర్లు వద్దు

ఇంటింటికీ స్టిక్కర్ క్యాంపెయిన్

సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

'మా ఇంటికి ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ వద్దు' అంటూ, కరెంట్ ఛార్జిలు తగ్గించాలని ఇంటింటికీ సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార క్యాంపెయిన్ నిర్వహిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి టి.అరుణ్ తెలిపారు. ఈ మేరకు ముద్రించిన స్టిక్కర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జిలను పెంచి ప్రజలపై భారమోపారని గుర్తు చేశారు. ఆ సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ 'బాదుడే బాదుడు' అనే కార్యక్రమంతో వ్యతిరేకించారని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఏడాది కూడా పూర్తికాకుండనే సర్దుబాటు ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. 'బాదుడే బాదుడు'ను కొనసాగిస్తూన్నారని విమర్శించారు. టిడిపి, జనసేన, బిజెపిల కూటమి ప్రభుత్వం మరలా అదనంగా ఆదానితో చేసుకున్న స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని అమలు చేయడం ద్వారా ప్రజలపై మరో పిడుగు వేస్తున్నారన్నారు. ఈ ప్రీ - పెయిడ్ స్మార్ట్ మీటర్ ధర సుమారు రూ.12 వేలు ఉంటుందన్నారు. ఈ భారాన్ని కూడా ప్రజలపై మోపుతున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్ బిగించడం వల్ల టైం ఆఫ్ డే విధానం అమలు చేసి ప్రజలు ఎక్కువ విద్యుత్ ఉపయోగించే సమయంలో యూనిట్స్‌కు అదనంగా ఛార్జీలు వసూలు చేస్తారన్నారు. దీని వల్ల ప్రజలపై మరింత విద్యుత్ ఛార్జీల భారం పడుతుందన్నారు. 'స్మార్ట్ మీటర్‌ను ఎవరి ఇంటికైనా బిగిస్తే పగల గొట్టమని' ఎన్నికల సమయంలో టిడిపి నాయకుడు లోకేష్ పిలుపునిచ్చారన్నారు. మరి ఇప్పుడు ఆ స్మార్ట్ మీటర్లకు ఉంచాలా? పగల గొట్టాలా? అని ప్రశ్నించారు. ఆదానీతో జగన్ ప్రభుత్వం చేసుకున్న అవినీతి ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా అంతర్జాతీయ న్యాయస్థానంలో అదానీపై అవినీతి కేసు నమోదు చేసినా దీనిపై అసెంబ్లీలో సిఎం చంద్రబాబు మాట్లాడకపోవడం, ఒప్పందాన్ని కొనసాగించడం దుర్మార్గమన్నారు. సెకితో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి ప్రజలపై విద్యుత్ భారాలు ఉపసంహరించాలని కోరారు. ఏప్రిల్ నెల మొత్తం ఇంటింటికి తిరిగి స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని, విద్యుత్ ఛార్జిలు తగ్గించాలని స్టిక్కర్‌ను అతికించి అవగాహన కల్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంకు ఈ విధంగా ప్రజలు నిరసన తెలపాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జువ్వల. రాంబాబు, బి.పవన్, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుందర్‌బాబు, ఐ.సుబ్రహ్మణ్యం, నాయకులు అశోక్, రాజేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విషమంగా నాగాంజలి ఆరోగ్యం

విబి ఇంజక్షన్ స్వయంగా చేసుకునే అవకాశం లేదు

విలేకర్ల సమావేశంలో ప్రభుత్వ వైద్యుల బృందం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

లైంగిక వేధింపుల నేపథ్యంలో విబి10ఎంజి ఇంజక్షన్ తీసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆరోగ్య పరిస్థితి విషయమంగానే ఉందని ప్రభుత్వ వైద్యుల బృందం వెల్లడించింది. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఎంసిహెచ్ బ్లాకులో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీ జనరల్ మెడిసన్ హెచ్‌ఒడి డాక్టర్ పివి సత్యనారాయణ మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తమ బృందం గత నెల 28 నుంచి నాగాంజలి ఆరోగ్య పరిస్థితిని పరీక్షిస్తుందని తెలిపారు. కిమ్స్ వైద్యుల బృందం తమకు సహకరిస్తుందన్నారు. నాగాంజలి ఆరోగ్య పరిస్థితికి తగిన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గత నెల 30వ తేదీ వరకూ ఆమె ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని, తరువాత నుంచి ఆర్గాన్ ఫంక్షన్స్ తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ప్రస్తుతం రక్తంలో ఇన్‌ఫెక్షన్స్ గుర్తించామని తెలిపారు. గుండె, మూత్రపిండాలు తదితర అవయవాల పనితీరు మెరుగ్గా లేదన్నారు. విబి 10 ఎంజి ఇంజెక్షన్ స్వయంగా చేసుకునే అవకాశం ఉందా..? అనే ప్రశ్నకు ఆయన బదులిస్తూ... ఈ ఇంజెక్షన్ నరాలకు చేసుకోవాల్సి ఉందని, స్వయంగా చేసుకునే అవకాశం లేదని స్పష్టం చేశారు. న్యూరో సర్జన్ డాక్టర్ సిహెచ్.సాయినీలిమ మాట్లాడుతూ బ్రెయిన్ కొంత మేర డేమేజ్ అయ్యిందన్నారు. ప్లేట్‌లెట్స్ పడిపోతున్నాయని తెలిపారు. ఫలితంగా తరచూ జ్వరం వస్తుందన్నారు. ఈ స్థితిలో రోగి కోలుకోవటం చాలా కష్టమన్నారు. మెరుగైన వైద్యం కోసం ఎక్కడికైనా ప్రిఫర్ చేసే అవకాశం ఉందా..? అని విలేకరులు ప్రశ్నించగా... ఆమె మాట్లాడుతూ నాగాంజలి తొమ్మిది రోజులుగా వెంటిలేటర్‌పై ఉందని, కనుకనే ఆరోగ్య స్థితి నిలకడగా ఉందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఆమెను మరోచోటకు తరలించడం సాధ్యం కాదని, అది ప్రాణాలకే ప్రమాదం అని స్పష్టం చేశారు. ఎనస్తీషియా వైద్యులు ఎస్.అనిల్‌కుమార్ మాట్లాడుతూ నాగాంజలి తీసుకున్న విబి 10 ఎంజి ఇంజక్షన్‌ను సర్జరీ చేసే క్రమంలో మజిల్ రిలాక్సేషన్ కోసం ఉపయోగిస్తారన్నారు. వైద్యుల పర్యవేక్షణలో ఈ ఇంజక్షన్ ఇస్తామని, ఇచ్చిన రెండు నిమిషాల్లోనే ఆక్సిజన్ అందిస్తామని తెలిపారు. సర్జరీ అనంతరం వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత ఆక్సిజన్ అందించటం ఆలస్యమైతే బ్రెయిన్‌పై ప్రభావం పడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఎంహెచ్ఒ ఎన్.వసుంధర, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సుధాకర్, ఎన్‌టిఆర్ వైద్య సేవ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.ప్రయాంక పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ వైద్యులు

ముగిసిన పదో తరగతి పరీక్షలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మంగళవారంతో ముగిశాయని పాఠశాల విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు తెలిపారు. మంగళవారం సోషల్ పరీక్ష జరిగినదని తెలిపారు. తాను మూడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశానని తెలిపారు. తనిఖీ అధికారులు 42 పరీక్షా కేంద్రాల్లో తనిఖీలు చేశారన్నారు. మొత్తం 23,846 విద్యార్థులకు గాను 23,440 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. 134 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందన్నారు.

రుణాల కోసం నేడు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-తాళ్లపూడి

వివిధ కార్పొరేషన్ల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు తాళ్లపూడి ఎంపిడిఒ కార్యాలయంలో నేడు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ రమణ, ఎంపిపి జొన్నకూటి పోసిరాజు తెలిపారు. వివిధ కార్పొరేషన్ల పరిధిలో తాళ్లపూడి మండలానికి 66 యూనిట్లు మంజూరు కాగా 651 మంది దరఖాస్తు చేసుకున్నారని ఎంపిడిఒ తెలిపారు. బిసిలకు 34, ఒసి(కాపు)లకు 28, ఇబిసి పరిధిలో కమ్మ, బ్రాహ్మణ, వైశ్యులకు నాలుగు యూనిట్లు కేటాయించారన్నారు. దరఖాస్తు దారులు ఈ ఇంటర్వ్యూలకు హాజరవ్వాలన్నారు. ఎంపిపి, ఎంపిడిఒ, బ్యాంకర్ల సమక్షంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు.

తొలి రోజు 94 శాతం పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలో తొలిరోజు 94 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేశామని మండల విస్తరణ అధికారి కె.ఆంజేయశర్మ తెలిపారు. ఉండ్రాజవరం మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు గన్నమని వెంకట సుబ్రహ్మణ్యం మంగళవారం ఉండ్రాజవరం గ్రామంలో అందిస్తున్న పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. పలువురికి పింఛన్లు అందజేశారు. పలు గ్రామాల్లో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో ఎంపిడిఒ వివివిఎస్.రామారావు, ఇఒపిఆర్‌డి కె.ఆంజనేయశర్మ, పంచాయతీల కార్యదర్శులు, ఆయా గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాధాన్యతా పనులను సక్రమంగా నిర్వహించాలి

మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

ప్రభుత్వ ప్రాధాన్యతా పనులు, కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వర్తించాలని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహంలో జిల్లా స్థాయి అధికారులతో నిడదవోలు నియోజక వర్గ స్థాయిలో అమలవుతున్న వివిధ శాఖల పనులపై కలెక్టర్ ప్రశాంతి, జెసి చిన్నరాముడుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజక వర్గ స్థాయిలో అమలు చేస్తున్న పథకాల వివరాలు మండల స్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న అధికారి వరకు తెలియజేయడం ద్వారా మాత్రమే అమలు సాధ్యం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఒక నిర్దిష్టమైన కార్యచరణ ప్రణాళిక ప్రకారం చేయాలన్నారు. ప్రతి నియోజక వర్గంలో స్థానిక అవసరాలను, ప్రతిపాదనల్లో ప్రజా ప్రతినిధులు సూచించే పనులను చేపట్టాలన్నారు. అదే సమయంలో ఆయా ప్రాంతాల్లో పనుల పురోగతి వివరాల నివేదిక అందించాలన్నారు. రానున్న సమావేశంలో వివిధ శాఖలు నిర్దేశించుకున్న లక్ష్యాల తో కూడిన నియోజక వర్గ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. కూడా ఏడాది పాలన వేడుకలు నిర్వహించే సమయానికి నియోజక వర్గ అభివృద్ధి పనులపై సమగ్ర నివేదిక రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ పి.ప్రశాంతి, జెసి ఎస్.చిన్నరాముడు, డ్వామా, ఇరిగేషన్ ఆర్డర్ ఆర్ అండ్ బి, ఆర్‌డబ్ల్యూఎస్, సూక్ష్మ సేద్య నీటిపారుదల, పర్యాటక, మున్సిపల్, పంచాయతి రాజ్, విద్యుత్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

వేసవి నేపథ్యంలో నీటి తొట్టెల నిర్మాణం

ప్రజాశక్తి - పెరవలి

వేసవి నేపథ్యంలో ప్రభుత్వం పశువుల కోసం నీటి తొట్టెలను నిర్మిస్తుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మండలం ముక్కామలలో ఉపాధి హామీ చట్టంలో భాగంగా నిర్మించిన పశువుల నీటి తొట్టెలను కలెక్టర్ పి.ప్రశాంతితో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ముక్కామల ఒదురువారిపాలెంలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 157 గ్రామ పంచాయతీల్లో రూ.50.24 లక్షలతో నీటి తొట్టెలను రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం నిధులతో చేపట్టిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 15 మండలాల్లో 157 నీటి తొట్టెల నిర్మాణం జరుగుతుందన్నారు. ఆయా పంచాయతీలు ఈ తొట్టెలకు నీటిని సరఫరా చేస్తాయన్నారు. నియోజకవర్గానికి ఒకే తాగునీటి తొట్టె మంజూరైన విషయం తన దృష్టికి తీసుకురాకపోవడంపై అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ పశువైద్య శాఖ నుంచి వచ్చిన ప్రతిపాదనలను అనుసరించి జిల్లా వ్యాప్తంగా నీటి తొట్టెలను నిర్మిస్తున్నామన్నారు. ఈ పనులు ఈ నెల 10 నాటికి పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతా త్రిమూర్తులు, డ్వామా పీడీ ఎం.నాగమల్లేశ్వరరావు, డిఆర్‌డిఎ పీడీ ఎన్‌వివిఎస్.మూర్తి, తహశీల్దార్ డి.అచ్యుతకుమారి, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ సిహెచ్.వెంకటరమణ, టిడిపి, జనసేన మండల అధ్యక్షులు అతికాల శ్రీను, పిప్పర రవికుమార్, పశు వైద్యులు సల్మా చరణ్, అధికారులు పాడి రైతులు పాల్గొన్నారు.

తాళ్లపూడి : మండలానికి ఐదు నీటి తొట్టెలు నిర్మాణానికి అనుమతులు వచ్చాయని ఎన్ఆర్‌జిఎస్ ఎపిఒ సిహెచ్.రమాదేవి తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం మలకపల్లి అన్నదేవరపేట గ్రామాల్లో పశు వైద్యశాలల సమీపంలో నిర్మాణం చేపట్టామని ఎపిఒ తెలిపారు. ఒక్కొక్క తొట్టి నిర్మాణానికి రూ.38 వేలు ఖర్చు అయ్యిందన్నారు. అనంతరం మలకపల్లిలో నీటి తొట్టి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపాక రాజేశ్వరి, కార్యదర్శి కామేశ్వరి ఎపిఒ రమాదేవి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లపూడి మండలం మలకపల్లిలో తొట్టె నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లులో మానవత సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రంలో మంగళవారం మజ్జిగను పంపిణీ చేశారు. ఆళ్ల సీతారామాంజనేయులు, సత్యవతి జ్ఞాపకార్థం అతని కుమారుడు ఆళ్ల రామారావు, కుటుంబ సభ్యుల సాయంతో ఈ మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలకు మానవత ఛైర్మన్ జుజ్జువరపు వెంకటకృష్ణ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-కడియం

ట్రాన్స్‌ఫార్మర్ల పనుల నిమిత్తం 11కెవి ఫీడర్‌లకు బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని విద్యుత్ శాఖ ఇఇ దాట్ల శ్రీధర్‌వర్మ తెలిపారు. కడియం మండలంలో కడియపులంక, బుర్రిలంక, వెంకాయమ్మ పేట, పొట్టిలంక గ్రామాలకు వ్యవసాయ సర్వీస్‌లకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. రైతులు గమనించి సిబ్బందికి సహకరించాలన్నారు.

వినియోగదారుల హక్కుల రక్షణకు కృషి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వినియోగదారుల హక్కుల రక్షణకు కృషి చేస్తున్నామని, అందులో భాగంగానే సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశామన్ని వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జిఎన్ఆర్.శంకర్ తెలిపారు. ప్రజలు నిత్యం వాహనాలకు ఉపయోగించే పెట్రోల్ కొనుగోలులో వాహనదారులు అనేక మోసాలకు గురవుతున్నారన్నారు. వాహనదారులు పెట్రోల్ బంకుల్లో లీటర్ల లెక్కనే కొనుగోలు చేయాలన్నారు. నేరుగా వాహనాల్లో కొట్టించడంతో ఒక లీటర్‌కు 10 నుంచి 40 మిల్లీ లీటర్ల వరకు తక్కువ కొడుతున్నారన్నారు. బంకు నిర్వాహకులు, పెట్రోలు పోసే సిబ్బంది ఎక్కువగా వృద్ధులు, మైనర్లకు మోసం చేస్తున్నారన్నారు. పెట్రోలు కల్తీ పరిశీలించేందుకు అవసరమైన బ్లాటిన్ పేపర్ కూడా బంకుల్లో ఉండట్లేదన్నారు. పెట్రోల్ కొట్టించుకున్నప్పుడు తప్పనిసరిగా బిల్లు అడిగి తీసుకోవాలని సూచించారు.

సంపద తయారీ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో బ్రాహ్మణగూడెంలో చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని మంగళవారం ఇఒపిఆర్‌డి ఆర్.శ్రావణ్‌కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు కాలనీలను సందర్శించారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా క్లాప్ మిత్రలకు అందించాలన్నారు. డ్రెయినేజీల్లో, రోడ్ల చెంత చెత్తను వేయరాదన్నారు. సంపద తయారీ కేంద్రంలో తయారవుతున్న వర్మి కంపోస్ట్ ఇళ్లలోని పూల మొక్కలు, పండ్ల మొక్కలకు వినియోగించుకొని అధిక దిగుబడి పొందొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాల సుబ్బలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో నన్నయ విద్యార్థికి కాంస్య పతకం

ప్రజాశక్తి - రాజానగరం

ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ కిక్ బాక్సింగ్ పురుషుల ఛాంపియన్‌షిప్‌లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థి బెజవాడ మోహన్‌రాజ్ కాంస్య పతకం సాధించింది. విసి ఎస్.ప్రసన్న ఉగాది పురస్కారాల్లో మోహన్ రాజుకు పతాకాన్ని ప్రదానం చేసి, సన్మానించి అభినందించారు. అనంతరం విసి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లోని స్వామి వివేకానంద సుభార్తి విశ్వవిద్యాలయంలో జరిగిన ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ కిక్ బాక్సింగ్ పురుషుల ఛాంపియన్‌షిప్‌లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధంగా రాజోలు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌కు చెందిన బెజవాడ మోహన్ రాజ్ 75 కేజీల కేటగిరిలో కాంస్య పతకం సాధించారని చెప్పారు. క్రీడల్లో విద్యార్థులందరూ రాణించాలని కళాశాలలో విశ్వవిద్యాలయం దానికి తగిన ప్రోత్సాహాన్ని అందించాలని విసి సూచించారు. విద్యార్థి మోహన్‌రాజ్‌ను రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయం అధికారులు అభినందించారు.

కార్టూ'నిజం'



గ్రామస్థాయి వరకు విజన్

ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి కృషి

ఎంఎల్ఎ మద్దిపాటి వెంకట్రాజు

ప్రజాశక్తి - గోపాలపురం

ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. సొంత నిధులు రూ.1.50 లక్షలతో మూడు ఎసిలను కొనుగోలు చేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి ఎంఎల్ఎ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. వేసవి నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులు ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు స్త్రీల విభాగం, స్త్రీల వారు, పురుషుల వార్డులో ఎసిలను ఏర్పాటు చేసేందుకు వీటిని అందించానని తెలిపారు. అలాగే ఐఒసిఎల్ సంస్థ కూలింగ్ ఆర్ఒ ప్లాంట్‌ను అందించిందన్నారు. ఎంసిహెచ్ బ్లాకు తల్లి బిడ్డకు సంబంధించి ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయాలని, దీని కోసం నిధులు మంజూరు చేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చైతన్యరాజు ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎంఎల్ఎ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జేష్ఠ శ్రీధర్, వడ్లమూడి రమేష్, కాట్రగడ్డ సురేష్, యంత్రప్రగడ మంగారావు, జ్యేష్ఠ శ్రీనివాస్, ఈలీ శరత్ బాబు, కాకర్ల రామ తులసి, కూనపోం ప్రసాద్ బాబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లజర్ల : రూ.లక్ష సొంత నిధులతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి ఎసిలను ఎంఎల్ఎ మద్దిపాటి అందించారు. అలాగే రూ.2లక్షల విలువ చేసే బ్యాటరీతో నడిచే నాలుగు మూడు చక్రాల వాహనాలను నలుగురికి అందించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎకు జివివి.ప్రసాద్ అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన అచ్చన్నపాలెంలో పెన్షన్ల పంపిణీ ఆయన పాల్గొన్నారు. పశువుల తొట్టె నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాతూరి రమేష్, పాతూరి ఆదినారాయణ, కూచిపూడి నరసరావు, సత్యనారాయణ, జాలపర్తి సత్యనారాయణ, పి.గంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి ఎసిలను అందిస్తున్న ఎంఎల్ఎ మద్దిపాటి

'ఉపాధి' పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కడియం

మండలంలోని జేగురుపాడులో ఉపాధి హామీ చట్టంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరం నిర్వహించే పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ముత్యాలమ్మ గుడి నుంచి మురమండ వంతెన వరకూ వెయ్యి మీటర్ల కాలువ పూడికతీత పనులను సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్, ఉప సర్పంచ్ పాతూరు రాజేష్, ఎంపిటిసి సభ్యులు నాగిరెడ్డి సూర్యరామకృ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాజీ సభ్యులు మర్రెడి రమేష్, పంచాయతీ కార్యదర్శి ఎ.శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ కె.సత్యనారాయణ, కూటమి నాయకులు కర్రి చినబాబు పాల్గొన్నారు..

గోకవరం : మండలలో ఉపాధి పనులను కామరాజుపేట గ్రామంలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అడపా భరత్ కుమార్, సర్పంచ్ అడపా వెంకట్రావు, ఎంపిడిఒ గోవింద్, ఎపిఒ అప్పలరాజు పాల్గొన్నారు. భూమి పూజ చేసి ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ గోవిందు, ఎపిఒ అప్పలరాజు మాట్లాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 5.30లక్షల పని దినాలు లక్ష్యంగా నిర్ణయించారన్నారు. ఈ మేరకు పనులు ప్రారంభించామన్నారు. ఇందులో భాగంగా పశువుల నీటి తొట్టెల నిర్మాణం, ఫారం పాండ్లు నిర్మాణం, పంటకాలలో పూడికతీతలు, చెరువుల పూడికతీత వంటి పనులు చేపడతామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి దినసరి వేతనం రూ.300 నుంచి రూ.307 పెంచామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, క్షేత్ర సహాయకులు, కూలీలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పెన్షన్ సొమ్ములతో సచివాలయ ఉద్యోగి పరారీ

ప్రజాశక్తి-పిఠాపురం

పురపాలక సంఘ కార్యాలయ పరిధిలో ఆరో సచివాలయ శానిటేషన్ సెక్రటరీ వై.వెంకట రమణ పెన్షన్ సొమ్ములతో పరారైన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక ఆరో సచివాలయం శానిటేషన్ సెక్రటరీ వెంకటరమణ సి6,సి7 క్లస్టర్‌లోని ప్రజలకు పెన్షన్ పంపిణీ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ నెలకు సంబంధించి రూ.1,82,000 గాను 31వ తేదీన రాత్రి రూ.32000 నగదు వార్డు అడ్మిట్ సెక్రటరీ ఎస్.రవి వద్ద ఉంచి మిగిలిన రూ.లక్ష 50 వేలు నగదు తీసుకువెళ్ళాడు. మంగళవారం ఉదయం పెన్షన్ పంపిణీ ఉదయం 7 గంటల ప్రారంభ కావాల్సి ఉండగా పెన్షన్ పంపిణీ ప్రారంభించకపోవడంతో వెంకటరమణకు కాల్ చేయగా పని చేయలేదు. దీంతో పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ అవకుండా వెంకటరమణ పరారయ్యాడని గుర్తించి పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కమిషనర్ ఎన్ కనకరావు ఫిర్యాదు చేశారు. దీనిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైకు చోరీ

ప్రజాశక్తి - గోపాలపురం

ఇంటి ముందు పార్క్ చేసిన బైకును గుర్తు తెలియని దుండగులు చోరీ చేసినట్లు బాధితుడు మహ్మద్ రజుల్లా కురీషీ మంగళవారం తెలిపాడు. స్థానిక బిసి కాలనీకి చెందిన షేక్ రజుల్ల చిరువ్యాపారి. గోపాలపురం నుంచి గుడ్డిగూడెం వెళ్లే రోడ్డులో మసీదు ఎదురుగల ఆర్ అండ్ రోడ్డు ఆనుకుని ఉన్న తన నివాసం ముందు శుక్రవారం రాత్రి బైకును పార్క్ చేశాడు. రంజాన్ మాంసం కావడంతో శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో లేచి చూడగా తన బైకు అదృశ్యమైంది. దీంతో ఆయన పోలీసుకు ఫిర్యాదు చేశాడు.

కుమార్తెపై అత్యాచారం కేసులో తండ్రికి యావజ్జీవం

ప్రజాశక్తి - చాగల్లు

కుమార్తెపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు నక్కా సత్యనారాయణపై నేరం రుజువు కావడంతో యావజ్జీవ కారాగార శిక్ష, రూ.5వేల జరిమాను విధిస్తూ మంగళవారం ఏలూరు పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎస్.ఉమాసునంద తీర్పునిచ్చారని, బాధితురాలికి రూ.లక్ష పరిహారం చెల్లించాలని ఆదేశించారని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. చాగల్లు మండలం కలవలపల్లి గ్రామ శివారు రామచంద్రపురంలో నివాసం ఉండే నక్కా సత్యనారాయణ తన కుమార్తెపై 2020లో అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో ఆమె గర్భం దాల్చింది. బాధితురాలి ఫిర్యాదుపై అప్పటి ఎస్ఐ జిజె.విష్ణువర్ధన్ కేసు నమోదు చేశారు. అప్పటి కొవ్వూరు డిఎస్‌పి రాజేశ్వర్‌రెడ్డి దర్యాప్తు చేశారు. నిందితుని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. విచారణ అనంతరం ఛార్జిషీట్‌ను ఫైల్ చేశారు. నేరం రుజువు కావడంతో యావజ్జీవం విధిస్తూ తీర్పునిచ్చారని ఎస్ఐ తెలిపారు.

స్నానానికి దిగిన విద్యార్థి మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

పదో తరగతి పరీక్షలు పూర్తయ్యాయన్న సంతోషంతో ముగ్గురు విద్యార్థులు కాలువలో స్నానానికి దిగారు. ప్రమాదవశాత్తు ఒక విద్యార్థి గల్లంతై మృతి చెందాడు. దీనికి సంబంధించి స్థానికుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామచంద్రాపురం పట్టణంలోని యువ నగర్‌కు చెందిన యలమంచిలి అఖిల్ (15) స్థానికంగా పిల్లవారి స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. మంగళవారం పరీక్షలు పూర్తి కావడంతో తన స్నేహితులతో కలిసి వెల్ల పంట కాలువ లాకులు వద్దకు స్నానానికి వెళ్లారు. పంట కాలువలో నీరు ఉధతంగా ఉండటంతో ప్రవాహ వేగానికి అఖిల్ కొట్టుకుపోయాడు. సాయంత్రం మృతదేహం లభ్యమయింది. పదో తరగతి పరీక్షలు పూర్తయిన ఆనందం ఒక పూట కూడా గడవకముందే విద్యార్థి మత్యు కౌగిలికి చేరుకోవడంతో అతని స్నేహితులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.

నోటీసులు తీసుకోలేదని పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురంలో చెరువు ఆక్రమణకు సంబంధించిన నోటీసులను ఆక్రమణదారులు తీసుకోకపోవడంతో, పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు సీతానగరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మంగళవారం చెరువులో అక్రమ నిర్మాణ కట్టడం నిలిపివేయాలని ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసినా తీసుకోలేదని, హైకోర్టు ఉత్తర్వుల మేరకు తదుపరి చర్యల కోసం సీతానగరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎంపిడిఒ భారతి తెలిపారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం వృద్ధాశ్రమం వద్ద గుండె సంబంధిత వ్యాధి గ్రస్తులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు విజయవాడకు చెందిన కార్డియాలజిస్ట్ డాక్టర్ వైవి.రావు హాస్పిటల్ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభించే ఈ ఉచిత గుండె వైద్య శిబిరంలో గుండె దడ, గుండె నొప్పి, ఆయాసం, సాలి, ఒగుర్పు, ఛాతిలో నొప్పి, ఛాతిలో మంట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఎడమ చేయి, ఎడమ కాలు లాగటం, పాదాలకు నీరు పట్టడం, పాదాల వాపులు, ఎక్కువుగా కళ్లు తిరగటం, చెమటలు పట్టడం, సుదీర్ఘకాలంగా షుగర్, బిపి ఉండటం వంటి లక్షణాలతో ఇబ్బందులు పడుతున్న వారికీ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. పాత రిపోర్టులు, ప్రస్తుతం వాడుతున్న మందులు తీసుకురావాలన్నారు.

రోడ్డు నిర్మాణానికి రూ.12.50 కోట్ల మంజూరు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం పురుషోత్త పట్నం ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి రూ.12.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఏటిగట్టు రోడ్డు అధ్వానంగా తయారై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన రాజానగరం ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ, రోడ్డు అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపారు. ఆయన కృషి ఫలితంగా నిధులు మంజూరయ్యాయి. దీంతో పలువురు నాయకులు మంగళవారం ఎంఎల్‌ఎను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

టిడ్కో సమస్యలపై ఎంఎల్‌ఎ వేగుళ్ల సమీక్ష

ప్రజాశక్తి-మండపేట

టిడ్కో ఇళ్ల వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ల

టిడ్కోఇళ్ల వద్ద నుండే మున్సిపల్ అధికారులు విధి నిర్వహణ సాగించాలని ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మంగళవారం టిడ్కో ఇళ్ల వద్ద మున్సిపల్, టిడ్కో, మెప్మా, ట్రాన్స్‌కో అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంత మందికి ఇళ్లు అప్పగించారు, ఇంకా ఎంత మందికి ఇవ్వాలి, బ్యాంక్ ఇబ్బందుల కారణంగా ఎంత మందికి రుణాలు ఆగిపోయాయి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎ బ్లాక్‌కు సంబంధించి సమస్యలు ఎవరికి ఫిర్యాదు చేయాలో సంబంధిత బ్లాక్ వివరం, అధికారి ఫోన్ నెంబర్ అందరికీ కనిపించేలా ఫ్లెక్సీ తయారు చేయించాలని ఆదేశించారు. లబ్ధిదారులు ఇళ్లు స్వాధీనం చేసుకునే క్రమంలోనే ఇళ్లల్లో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేయించుకోవాలని, ఒకసారి ఇల్లు స్వాధీనం చేసుకున్న తరువాత ఇక అందులో వచ్చే సమస్యలకు అధికారుల బాధ్యత ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో టిడ్కో ఎఇ వివేక్, మున్సిపల్ ఎఇ పవన్, ఆంజనేయులు, మెప్మా సిఎంఎం పెండ్యాల సుజాత, మున్సిపల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపు ఏర్పాట్లపై ఎంఎల్‌సి తోట ఆగ్రహం

ప్రజాశక్తి-మండపేట

దీక్షా శిబిరం వద్ద మహిళలకు మద్దతు తెలియజేస్తున్న ఎంఎల్‌సి తోట

ఏరు దాటాక తెప్ప తగలేసే నైజం కూటమి ప్రభుత్వానిదని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ధ్వజమెత్తారు. మండపేట సప్తగిరి థియేటర్ వద్ద మద్యం దుకాణం ఏర్పాట్లపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 13 రోజులుగా దీక్షలు చేస్తున్న మహిళలకు తన మద్దతు తెలిపారు. దీక్ష శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలు, దేవాలయాలు వున్న ప్రధాన బైపాస్ రహదారిలో మద్యం షాప్ ఏర్పాటు దారుణమన్నారు. ఇక్కడి ప్రజాప్రతినిధి తలుచుకుంటే రెండు నిమిషాల్లో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. మద్యం సిండికేట్‌లో వాటాల వల్ల ఏమీ చేయడం లేదన్నారు. ఎండలో మహిళలు చిన్నారులు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మెండు మురళి, మరిశెట్టి సత్యనారాయణ, షేక్ ఆలీ ఖాన్ బాబా, పోలమల సత్తిబాబు, తణుకు అశోక్, యరమటి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-రావులపాలెం

శిక్షణలో పాల్గొన్న అంగన్‌వాడీలు, సిడిపిఒ గజలక్ష్మి

ఈతకోట జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఎ.గజలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఈ నెల 28న ప్రారంభమైన పోషణ్ బీ-పఢాయ్ బీ శిక్షణా తరగతులు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో సిడిపిఒ గజలక్ష్మి మాట్లాడుతూ చిన్నారుల విద్య, ఆరోగ్యం విషయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తగు జాగ్రత్తలు పాటిస్తూ వారిపై శ్రద్ధ వహించారన్నారు. పిల్లలను సంరక్షించడం, ఆటపాటల ద్వారా ఈ విద్యను అందించడం, ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించడం, తల్లిదండ్రులకు ఇవ్వడం, తదితర అంశాలపై ఆమె కార్యకర్తలకు అవగాహన కల్పించారు. శిక్షణా తరగతులకు భోజన సదుపాయం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సిడిపిఒ గజలక్ష్మి ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగసత్యవేణి, ఫాతిమా బేగం, హిమశ్రీ, అరుంధతి అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

కళారత్న అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామును సత్కరిస్తున్న జివి.రావు

ఉగాది సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేసిన కళారత్న (హంస) పురస్కారం-2025ను అందుకున్న బుర్రకథ కళాకారుడు గొర్రెల రామును మోడరన్ విద్యాసంస్థల అధినేత జివి.రావు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మోడరన్ ఫౌండేషన్ ద్వారా జివి.రావు తనకు కళారత్న పురస్కారం అందజేశారని గుర్తు చేశారు. ఆ పురస్కారం తనకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని, ఆ పరంపర నేటి రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక అవార్డు తీసుకోవడానికి ఆలంబనగా నిలిచిందన్నారు. అనంతరం జి.వి.రావు మాట్లాడుతూ ప్రముఖ కళాకారుడు గొర్రెల రాముకు ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారం దక్కడం రామచంద్రపురం పట్టణానికే గర్వకారణమన్నారు.

సర్వేశ్వరశర్మ కృషి పలువురికి స్ఫూర్తి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

సర్వేశ్వర శర్మను సన్మానిస్తున్న సంస్థ సభ్యులు

ప్రముఖ రచయిత, విద్యావేత్త, కోనసీమ సైన్స్ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సివి.సర్వేశ్వర శర్మ కృషి సమాజంలో పలువురికి స్ఫూర్తిదాయకం అని కోనసీమ మేధావుల సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాయుడు శ్రీరామ చంద్రమూర్తి అన్నారు. కోనసీమ మేధావుల సంస్థ ప్రతినిధులు మంగళవారం సర్వేశ్వర శర్మ నివాసానికి వెళ్ళి ఉగాది పురస్కారం అందుకున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి సత్కరించారు. ప్రవీణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి సర్వేశ్వర శర్మ ఒక్కరే సైన్స్ పాపులరైజేషన్ అవార్డ్‌కు ఎంపిక కావడం మన అందరికీ గర్వకారణం అన్నారు. కెవిఆర్ ఎన్ఎం.నరసింహారావు, కె.మనోహర్, యాలంగి వరప్రసాద్, చోడే జాన్‌పాల్, కె.శ్రావణ్ దిలీప్, డాక్టర్ కె.హేమవిజిత పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ఉండ్రాజవరం : వడదెబ్బ బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఉండ్రాజవరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.ఉషాదేవి ప్రజలకు సూచించారు. మంగళవారం చివటంలో 104 ఆరోగ్య సేవల కార్యక్రమంలో భాగంగా వడదెబ్బ తగులకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తీవ్ర ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు సాధ్యమైనంత వరకూ ఇంట్లోనే ఉండాలన్నారు. శీతల పానీయాలు తాగరాదన్నారు. మద్యం సేవించరాదని తెలిపారు. కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పళ్ల రసాలు, ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఎవరికైనా వడదెబ్బ తగిలినప్పుడు బాధితుడిని వెంటనే చల్లగా ఉండే ప్రాంతానికి చేర్చాలన్నారు. చల్లని నీటిలో ముంచిన బట్టతో శరీరం అంతా తుడవాలన్నారు. శరీర వేడి సాధారణ స్థాయికి వచ్చే వరకు ఇలాగే చేయాలన్నారు. ఒఆర్ఎస్ ద్రావణం లేదా ఉప్పు కలిపిన మజ్జిగ తాగించాలన్నారు. వడదెబ్బ తగిలి, అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నీరు తాగించకుండా దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి కె.కుమారి, హెల్త్ అసిస్టెంట్ బి.సుబ్రహ్మణ్యం, డిఇఒ శ్రావణ్ పాల్గొన్నారు. ఈ క్యాంపులో 40 మందికి వైద్య సేవలందించారు.

మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

గోకవరం : మండలంలోని గుమ్మళ్ళదొడ్డిలో అస్సాగో కంపెనీ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణను పూర్తిచేసుకున్న 120 మందికి కంపెనీ ఈడి జి.వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ వికె.శుక్ల, హెచ్‌ఆర్ మేనేజర్ చంద్రశేఖర్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ గ్రామాల్లో పాఠశాల అభివృద్ధికి, యువతకు ఉపాధి కల్పనకు శిక్షణ తరగతులు నిర్వహించి వారికి ఉపాధి కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఒ భవానిశంకర్, స్వర్ణ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ స్వర్ణలత పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.A. No. 144/2024
E.P. No. 23/2020
O.S. No. 415/2012
Between:
Karri Venkatesh
...Petitoner/ Claimant
AND
Yedavalli Venkateswara Rao and Others
...Respondent/ DHr/ Plaintiff
2. Nadikolla Veerraju, S/o. Chandra Rao, Hindu, aged 54 years, Padi Commissioner agent, R/o. Nidasanametta Village, Mandapeta Mandal, Dr. B.R.Ambedkar Konaseema District.
...2nd Respondent/ JDr/ Defendant
పై నెంబరు దావాలో మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 15-4-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఆర్.ఎం.కృష్ణ
ఎం.నీరజ
రాజమండ్రి
01-4-2025 అడ్వకేట్స్, రాజమండ్రి

3న లోన్స్ మంజూరుకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-రామచంద్రపురం, అంబాజీపేట

మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో బిసి కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఇబిసి లోన్స్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఏప్రిల్ 3న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని మండల పరిషత్ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ రామచంద్రపురంలోని మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. అభ్యర్థులందరూ అప్లికేషన్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోస్, రేషన్ కార్డు, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్, క్యాస్ట్ సర్టిఫికెట్ జిరాక్స్‌లతో 3 కాపీలతో హాజరవ్వాలని ఎంపిడిఒ పద్మజ్యోతి తెలిపారు.

అంబాజీపేట వివిధ కార్పొరేషన్ల ద్వారా అర్హులైన లబ్ధిదారులు ఎంపికకు ఈనెల 3న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపిడిఒ జి.వి.సరోవరరావు తెలిపారు. అంబాజీపేట మండల పరిధిలో 1397 దరఖాస్తుల లబ్ధిదారులకు సంబంధించి వివిధ బ్యాంకు అధికారులు ఆయా కార్పొరేషన్ రిప్రజెంటివ్‌లతో కూడిన కమిటీలతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు.

నేడు కార్పొరేషన్ లోన్లకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-అయినవిల్లి

కార్పొరేషన్ రుణాల మంజూరుకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ గిడ్ల భీమారావు తెలిపారు. బిసి, కాపు, ఇడబ్ల్యుఎస్‌కు సంబంధించి లోన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సంబంధిత బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యా ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు.

అంగర పిహెచ్‌సిలో తనిఖీలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండల పరిధిలోని అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారి ఎన్ వెంకటేశ్వరరావు మంగళవారం తనిఖీ చేశారు. ఆసుపత్రి పనితీరును, రోగుల వివరాలు, లేబరేటరీలో సంబంధించిన రికార్డులను, తదితర అంశాలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన వైద్య ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.రత్నకుమారి, సబ్ యూనిట్ ఆఫీసర్ సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, ల్యాబ్ టెక్నీషియన్ ఆలీ, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

పండ్లు, భోజన ప్యాకెట్స్ పంపిణీ చేస్తున్న నాయకులు

ఘనంగా కొండేటి పుట్టినరోజు

ప్రజాశక్తి-అయినవిల్లి

పి.గన్నవరం మాజీ ఎంఎల్‌ఎ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు పుట్టినరోజు వేడుకలు విలస న్యూ లైఫ్ సెంటర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కొండేటి ఫాలోవర్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విలస ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు భోజన ప్యాకెట్లు అందజేశారు. అనంతరం అమలాపురంలో పేదలకు భోజన ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొంతు రాజేంద్రప్రసాద్, మట్టా బాబి, బళ్ల రైనా, అవిడి జగదీష్, జాలెం వంశీ, చిట్టి రాజు, కిషోర్, నితిన్, సత్య పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, నడిపూడి
టెండరు ప్రకటన
రి.క. నెం.11/2025 తేది.01-04-2025
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలంలోని నడిపూడి గ్రామపంచాయతీ 2025-2026 సం॥రంనకు అవసరమగు ఈ దిగువ చూపిన అయిటం తాలూకు వివిధ విడిభాగములు మరియు మందులు సరఫరా చేయుటకును మరియు వివిధ సేవలు నిమిత్తం సీలు వేసిన టెండర్లు ఈ దిగువ సంతకపు అధికారి వారిచే గాని, వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని ది. 07-04-2025వ తేదీ ఉదయం గం॥ 12.00 గం॥ల వరకు తీసుకొని అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో మధ్యాహ్నం గం॥ 12.30లకు సదరు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరములు కార్యాలయం పని వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2025-2026 సంవత్సరమునకు అవసరమగు ప్రజారోగ్య పనిముట్లు, మందులు సరఫరా చేయుటకు	రూ. 500/-
2	2025-2026 సంవత్సరమునకు అవసరమగు మంచినీటి సరఫరా విడిభాగములు సరఫరా చేయుటకు	రూ. 500/-
3	2025-2026 సంవత్సరమునకు అవసరమగు స్టేషనరి సామానులు సరఫరా చేయుటకు	రూ. 500/-

సం/- **చెల్లుబోయిన వెంకటేశ్వరరావు**, సర్పంచ్, గ్రామపంచాయితీ, నడిపూడి, అమలాపురం మండలం
సం/- **బి.ఎ.ఎస్.లక్ష్మి**, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ నడిపూడి, అమలాపురం మండలం
గమనిక: 1. గ్రామపంచాయితీ నిధులు నిల్వలను అనుసరించి బిల్లులను వరుస క్రమములో చెల్లించబడును.
2. గ్రామపంచాయితీనకు సరఫరా చేయబడు సామాన్లు మంచి నాణ్యత కలిగి ISI మార్కు కలిగి యుండవలెను.
3. టెండరును ఆమోదించుట గాని, నిరాకరించుటకు గాని పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

గ్రామపంచాయతీ కార్యాలయం, జనుపల్లి
టెండరు ప్రకటన
రి.క. నెం.11/2025 తేది.01-04-2025
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలంలోని జనుపల్లి గ్రామపంచాయతీ 2025-2026 సం॥రంనకు అవసరమగు ఈ దిగువ చూపిన అయిటం తాలూకు వివిధ విడిభాగములు మరియు మందులు సరఫరా చేయుటకును మరియు వివిధ సేవలు నిమిత్తం సీలు వేసిన టెండర్లు ఈ దిగువ సంతకపు అధికారి వారిచే గాని, వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని ది. 08-04-2025వ తేదీ మధ్యాహ్నం గం॥ 12.00 గం॥ల వరకు తీసుకొని అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో మధ్యాహ్నం గం॥ 12.30 లకు సదరు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరములు కార్యాలయం పని వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2025-2026 సంవత్సరమునకు అవసరమగు ప్రజారోగ్య పనిముట్లు, మందులు సరఫరా చేయుటకు	రూ. 500/-
2	2025-2026 సంవత్సరమునకు అవసరమగు మంచినీటి సరఫరా విడిభాగములు సరఫరా చేయుటకు	రూ. 500/-
3	2025-2026 సంవత్సరమునకు అవసరమగు స్టేషనరి సామానులు సరఫరా చేయుటకు	రూ. 500/-

సం/- **శ్రీమతి గాణాల భారతి**, సర్పంచ్, గ్రామపంచాయితీ, జనుపల్లి, అమలాపురం మండలం
సం/- **బి.ఎ.ఎస్.లక్ష్మి**, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ జనుపల్లి, అమలాపురం మండలం
గమనిక: 1. గ్రామపంచాయితీ నిధులు నిల్వలను అనుసరించి బిల్లులను వరుస క్రమములో చెల్లించబడును.
2. గ్రామపంచాయితీనకు సరఫరా చేయబడు సామాన్లు మంచి నాణ్యత కలిగి ISI మార్కు కలిగి యుండవలెను.
3. టెండరును ఆమోదించుట గాని, నిరాకరించుటకు గాని పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

గ్రామపంచాయతీ కార్యాలయం, నల్లమిల్లి
టెండరు ప్రకటన
రి.క. నెం.11/2025 తేది.01-04-2025
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలంలోని నల్లమిల్లి గ్రామపంచాయతీ 2025-2026 సం॥రంనకు అవసరమగు ఈ దిగువ చూపిన అయిటం తాలూకు వివిధ విడిభాగములు మరియు మందులు సరఫరా చేయుటకును మరియు వివిధ సేవలు నిమిత్తం సీలు వేసిన టెండర్లు ఈ దిగువ సంతకపు అధికారి వారిచే గాని, వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని ది. 08-04-2025వ తేదీ మధ్యాహ్నం గం॥ 12.00 వరకు తీసుకొని అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో మధ్యాహ్నం గం॥ 2.30లకు సదరు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరములు కార్యాలయం పని వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2025-2026 సంవత్సరమునకు అవసరమగు ప్రజారోగ్య పనిముట్లు, మందులు సరఫరా చేయుటకు	రూ. 500/-
2	2025-2026 సంవత్సరమునకు అవసరమగు మంచినీటి సరఫరా విడిభాగములు సరఫరా చేయుటకు	రూ. 500/-
3	2025-2026 సంవత్సరమునకు అవసరమగు స్టేషనరి సామానులు సరఫరా చేయుటకు	రూ. 500/-

సం/- **గోకరకొండ శ్రీనివాసు (వాసు)**, సర్పంచ్, గ్రామపంచాయితీ, నల్లమిల్లి, అమలాపురం మండలం
సం/- **బి.ఎ.ఎస్.లక్ష్మి**, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ నల్లమిల్లి, అమలాపురం మండలం
గమనిక: 1. గ్రామపంచాయితీ నిధులు నిల్వలను అనుసరించి బిల్లులను వరుస క్రమములో చెల్లించబడును.
2. గ్రామపంచాయితీనకు సరఫరా చేయబడు సామాన్లు మంచి నాణ్యత కలిగి ISI మార్కు కలిగి యుండవలెను.
3. టెండరును ఆమోదించుట గాని, నిరాకరించుటకు గాని పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సంక్షిప్త వార్తలు

పింఛన్ల పంపిణీలో ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని లొల్ల గ్రామంలో మంగళవారం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు పాల్గొని వృద్ధులు వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే పని చేస్తోందని ఎంఎల్‌ఎ సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాయల జగన్నాథం, ముక్కువల్లి రామం, కల్లూరి పుత్ర సాయిరామ్, మేడిద సత్తిపండు పాల్గొన్నారు.

జీడిమెట్లకు బస్ సర్వీసు ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం డిపో నుంచి జీడిమెట్లకు సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు ఈ నెల 4వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్టు డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణ మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వీసు ప్రతిరోజూ అమలాపురం నుంచి సాయంత్రం 6.00 గంటలకు బయల్దేరి జీడిమెట్ల వెళ్లిన అనంతరం జీడిమెట్ల నుండి రాత్రి 8.15 గంటలకు బయల్దేరి అమలాపురం వస్తుందని తెలిపారు.

ఆరోగ్య కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని లేబరేటరీలో పరీక్షల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు ల్యాబ్ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్ర పరిధిలో డెంగ్యూ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సీజన్లో డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయని, జ్వరంతో వచ్చిన వారికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.ప్రశాంతి, సబ్ యూనిట్ ఆఫీసర్ సత్యనారాయణ, సిహెచ్ఒ వీరవేణి, ఎంపిహెచ్ఎస్.గంగాధర్, జానకమ్మ, వరలక్ష్మి, మాణిక్యాంబ పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పడిపోయినది
అల్లవరం మండలం నక్కా రామేశ్వరం కొమరగిరిపట్నంకు చెందిన చెక్కా మణి W/o. వెర్రియ్య కు చెందిన **R 8279329** నెంబరు కల పాస్‌పోర్ట్ పడిపోయినది. జిరాక్స్ నిమిత్తము 22-01-2025వ తేదీన నక్కా రామేశ్వరం నుండి కొమరగిరిపట్నం వచ్చుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.
చెక్కా మణి, W/o. వెర్రియ్య
డోర్ నెంబర్ 1-53, నక్కారామేశ్వరం, కొమరగిరిపట్నం, అల్లవరం మండలం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ :7794864858

సర్టిఫికెట్స్ పోయినవి
కొత్త కొట్టాం గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లాకు చెందిన కడిమి అప్పన్న, S/o. ఏసుబాబు, వయస్సు 29, ఎస్‌సి మాల, డోర్ నెం. 4-71, కొత్త కొట్టాం నాకు సంబంధించిన 8th, 9th, 10th తరగతులకు సంబంధించిన సర్టిఫికెట్స్ తుని నుండి హైదరాబాద్ ప్రయాణం మీద వెళ్తుండగా మార్గం మధ్యలో నా యొక్క సర్టిఫికెట్స్ పోయినవి. ఇవి ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.
ఇట్లు
కడిమి అప్పన్న, S/o. ఏసుబాబు
కొత్త కొట్టాం, కోటనందూరు మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9398746154

ఒరిజినల్ దస్తావేజు పోయినది
మారెళ్ళ బాలమురళీకృష్ణ, C/o. పుష్ప రాజారావు, డో.నెం. 115-10-396, శేషాద్రి హిల్స్, కొంతమూరు, రాజమండ్రి రూరల్, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నాయొక్క ఒరిజినల్ దస్తావేజు నెం. 290/2010, Dt. 21-1-2010 రాజమండ్రి సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు ది. 24-3-2025వ తేదీన నేను రాజమండ్రి ప్రకాష్‌నగర్ నందు గల జంబో జిరాక్స్ వద్ద జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా ప్రకాష్‌నగర్ రౌండ్ పార్కు వద్ద పడిపోయినవి. కనుక ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.
మారెళ్ళ బాలమురళీకృష్ణ
డో.నెం. 115-10-296, శేషాద్రి హిల్స్
కొంతమూరు, రాజమండ్రి రూరల్
తూ॥గో॥జిల్లా, సెల్: 9394772024

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 163/2024 ఇన్
ఎ.ఎస్.ఎస్.ఆర్. నెం. 812/2024
బిట్వీన్:
బేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి సతీష్‌రెడ్డి, S/o. సత్యనారాయణ రెడ్డి, హిందు, ఈనాం, వయస్సు 32 సం॥లు, డోరు నెం. 1-226, వెదిరేశ్వరం, రావులపాలెం -వాదులు
మరియు
1. బేతిరెడ్డి యశ్వంత్ రెడ్డి, మైనర్ గార్డియన్ బేతిరెడ్డి సంధ్య, S/o. సత్యనారాయణ రెడ్డి సతీష్‌రెడ్డి, హిందు, మైనర్, 7 సం॥లు, 6-227, బంగారు పాపమ్మ టెంపుల్, రావులపాలెం *-1వ రెస్పాండెంట్*
2 బేతిరెడ్డి వెంకటరెడ్డి, S/o. సత్యనారాయణ రెడ్డి, హిందు, ఈనాం, 43 సం॥లు, 1-226, వెదిరేశ్వరం, రావులపాలెం *-3వ రెస్పాండెంట్*
-ప్రతివాదులు
పై నెంబరు అప్పీలులో ఎ.ఎస్.ఎస్.ఆర్. నెం. 812/2024 లో 1, 3వ రెస్పాండెంట్లకు ఎన్నిమార్లు సమన్లు పంపిననూ సమన్లు తీసుకొనని కారణముగా కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా నోటీసు అమలు చేయుటకు ఆర్డరు వేసియున్నారు. కనుక పై నెంబరు ఎ.ఎస్.ఎస్.ఆర్. అప్పీలు **ది. 15-04-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** సదరు కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజర్తై అభ్యంతరములు తెలియజేయవలెను. లేనిచో అభ్యంతరములు లేవని పరోక్షముగా తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
వాయిదా తేది: 15-04-2025,
సమయం: ఉదయం 10.30 గంటలకు
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అమలాపురం **ఎస్.వెంకటేశ్వరరావు**
ది.29-3-2025 అడ్వకేట్, కొత్తపేట